


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 19 జూన్ 2025 4 పేజీలు




# ఇక మా వల్ల కాదు

## - పంచాయతీ నిర్వాహణ పట్ల చేతులెత్తేస్తున్న కార్యదర్శులు

## - ఏడాదిగా పంచాయతీలకు పైసారాని వైనం

## - కుంటుపడుతున్న అభివృద్ధి






**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నిధులు లేని పంచాయతీ నిర్వహణ బాధ్యతలు ఇక మా వల్ల కాదు బాబోయ్... అంటూ గ్రామపంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన దగ్గర నుండి ఇప్పటివరకు పంచాయతీలకు రావలసిన నిధులు రాకపోవడంతో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఏడాదిన్నర కాలంగా నిధులు లేక పోయినా ఉన్నత అధికారులు ఆదేశాల నుసారం ప్రతి ఒక పిలుపును వందశాతం చేపడుతూ కార్యదర్శులు ముందుకు సాగుతూ వెళ్లారు. గడిచిన ఏడాదికాలం నుండి ఎన్నో అప్పులు చేసి ట్రాక్టర్లకు డీజిల్, తాగునీటిసరఫరాకు, వీధిలైట్లను అమర్చడంతోపాటు అనేక అవసరాలను తమ జీతాల నుండి వెల్లతీసుకుంటూ వస్తున్నామని కార్యదర్శులు వాపోతున్నారు. 2లో

# కేసీఆర్ డైరెక్షన్‌లో కాంగ్రెస్ కుట్రలు

## - ఎంపీ ధర్మపురి అరవింద్

**సూర్య - మోపాల్**



బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. నిజామాబాద్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత అర్వింద్ ధర్మపురి సంచలన ఆరోపణలు చేసారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న తరుణంలో తెలంగాణ సెంటిమెంట్ రెచ్చకొట్టెందుకు బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని లేవనేత్తుతున్నారని తెలిపారు. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ కు నీళ్లు తీసుకెళ్లేందుకు అంగీకారం తెలి పిందే కేసీఆర్ అని గుర్తు చేశారు.హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అర్వింద్ విలేకరులతో మాట్లా డారు.ఈ సందర్భంగాకాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై తీవ్ర స్థాయిపై విమర్శలు గుప్పిం చారు. రాష్ట్రంలో 18 నెలల పాలన చూసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ మొత్తం భుస్థాపి తమైపోయిందని అర్వింద్ తెలిపారు. ఇది పనికి మాలిన ప్రభుత్వమని ప్రజలు నిర్ణయానికి వచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానాల అమలులో విఫలమైందని విమర్శిం చారు.కనికరం లేని ప్రభుత్వం కంగ్రెస్ ప్రభుత్వమని, (మిగతా 2లో)

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## - కుటుంబం సభ్యుల వలే విద్యార్థులతో కలిసిపోవాలి

## - జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ బుధ వారం టిజిఎస్డబ్ల్యూఆర్ఎస్ జె.సి. గర్ల్స్ తాడుకోల్ బాన్సువాడ పాఠ శాలను సందర్శించి పాఠశాల సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్యకరమైన పోషకాహారం గురించి అధికారులతో చర్చించారు. విద్యార్థులను కుటుంబ సభ్యుల వాలే చూసుకోవాలని అన్నారు.పాఠశాల పరి సరాలు మరియు విద్యా వాతావరణాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో అమలవుతున్న సాధారణ ఆహార మెనూను పరిశీలించి మెనూ తప్పక (మిగతా 2లో)





సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రో: ముత్యాల సురేందర్ రావు
సెల్: 8985609941

వి.యన్. రావు క్యాటరింగ్ సర్వీస్

బ్రహ్మణ భోజనం

We are Undertaking:
Marriages ◆ Seemantham ◆ Gruhapravesham
Birthday Partys ◆ All other Functions



మా వద్ద : అన్ని రకముల శుభకార్యములకు మీకు కావలసిన వంటకాలతో , రుచికరమైన భోజనం సప్లయి చేయబడును

హౌసింగ్ బోర్డ్ కాలని, ఎల్లారెడ్డి, జి॥ కామారెడ్డి

# ఇక మా వల్ల కాదు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇప్పటివరకు ఏదోవిధంగా గ్రామ పంచాయతీలను నడిపించామని ఇక మా వల్ల కాదంటూ కార్యద ర్శులు వారి ఉన్నతాధికారులకు నిర్మోహమాటంగానే చెప్పుకొస్తున్నారు.

**- జీతాల నుంచి పంచాయతీలకు ఖర్చుపెడితే కుటుంబాలుపోషించుకునేదెలా?**

గ్రామపంచాయతీల్లో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారుల పాలన చేపట్టారు. సర్పంచుల పదవికాలం ముగిసిన దగ్గర నుండి పంచాయతీలకు అటు కేంద్రం నుంచి కానీ రాష్ట్రం నుండి కానీ నిధులు సక్రమంగా పడకపోవడంతో పంచాయతీలోని అత్యవసరాలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి జీతభత్యాలకు సంబంధించిన సొమ్మును ఖర్చు చేస్తూ వస్తున్నారు. ఒకటి రెండు నెలలు అయితే ఏదో ఒకలాగా భరిస్తారు గాని ఇలా ఏడాది పొడుగునా భరించాలంటే వాళ్ల కుటుంబాల పోషణ పరిస్థితి ఏంటనేదిఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇంటి అద్దెలు, రేషన్, నిత్యావసరాలు, పిల్లలకు స్కూల్ ఫీజులు మరి ఇవన్నీ ఎలా సర్దుబాటు చేయాలన్న అంశంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శులకు వచ్చేదే అరకొర వేతనాలు. అందులో నుంచి పంచాయతీ ట్రాక్టర్లకు డీజిలు, తాగునీటి సరఫరాకు సంబంధించి మరమ్మతులు ఏవైనా ఉంటే వాటికి ఖర్చులు స్పేర్ పార్ట్స్ కావలసిన ఖర్చులు కార్యదర్శులు సొంతంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏడాదికాలంగా పంచాయతీ నిర్వహణ కోసం అందిన కాడల్లా అప్పులు చేసిన కార్యదర్శులు ఆ అప్పులు తీర్చలేక పంచాయతీలో నిధులు లేక ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. కార్యదర్శులందరూ మా వల్ల కాదు బాబోయ్ అంటూ ఉన్నత అధికారులు ముందు వారి గోడును వెళ్ళబోసుకుంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్యదర్శులు కష్టనష్టాలను వారు పడుతున్న ఇబ్బందులను గమనంలోకి తీసుకొని పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను వెంటనే ఇవ్వాలని కార్యదర్శులు ముక్తకంఠంతో కోరుతున్నారు. నిధులు లేకుంటే ఇక అప్పులు చేసి తిప్పలవడి పనులు చేయలేమని నిర్మోహమాటంగానే తేల్చి చెబుతున్నారు.

## నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా 1200 క్యూసెక్కుల నీటిని బుధవారం విడుదల చేశారు. నిజామాబాద్, బోధన్ పట్టణాల ప్రజల త్రాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసినట్లు నీటిపారుల శాఖ ఏఈ శివకుమార్ తెలిపారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 17.8 టీఎంసీలకు గాను 6.03 టీఎంసీలు నీరు నిలువ ఉంది. నీటి విడుదల కొనసాగుతున్నందున ప్రధాన కాలువలోకి ప్రజలు ఎవరు వెళ్ళవద్దని,పశువులను తీసుకెళ్లవద్దని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.





## తెలంగాణ ఆదర్శ పాఠశాలకు ఐదు కంప్యూటర్ల వితరణ

**సూర్య నాగిరెడ్డిపేట్**

మండల కేంద్రంలోని గోపాల్ పేట్ తెలంగాణ ఆదర్శ పాఠశాలకు బుధవారం హైదరాబాద్ చెందిన దాతలు శ్రీదేవి రత్నమాల ఆమె కుమార్తెలు ప్రత్యూష,నేహ లు 5 డెస్క్‌టాప్ కంప్యూటర్లను విరాళంగా అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆరేటి రాంప్రసాద్ తెలిపారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం శ్రీదేవి రత్నమాల కుటుంబం కంప్యూటర్లను అందజేసి విద్య అభివృద్ధిలో వారి కృషి చాలా దోహదపడుతుందన్నారు. పాఠశాలకు కంప్యూటర్ వితరణ చేసిన దాతలు తనకు కొన్ని సంవత్సరాలుగా సుపరిచితులని ఈ పరిచయంతోనే పాఠశాలకు కంప్యూటర్లను వారు విరాళంగా అందజేశారని ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు కంప్యూటర్లు అందజేసిన దాతలకు తెలంగాణ ఆదర్శ పాఠశాల తరపున ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మండలంలోని ముత్యంపల్లి, మదన్ పల్లి,అమ్రాద్ గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల హెల్త్ అసిస్టెంట్ హరిప్రియ, శ్రీలత ఏఎన్ఎం గ్రామ పంచాయతీ లో ప్రజలకు సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగీ మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ఆహారం పట్ల జాగ్రత్త వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోచంపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ సమత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింభాద్రి అంగన్వాడీ సుప్రియ ఆశ కార్యకర్త చిన్నరాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నేటి ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**




నేడు మండలంలోని జంగంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పర్యటనను భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు విజయవంతం చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్ పిలుపునిచ్చారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి నరేందర్, పార్టీ సీనియర్ నాయకులు మీసాల ప్రవీణ్ గౌడ్, నాగభూషణం, హరి, రాము తదితరులు ఉన్నారు

## వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వగా డీఈవో జర్నలిస్టుల పిల్లలకు 50 ఫీజులో రాయితీ ఇవ్వాలని విడుదల చేసిన కాపీని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తమ యూనియన్ తరపు నుండి జిల్లా విద్యాశాఖ అధికారికి, కలెక్టర్కు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇచ్చేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ ఒక్క విషయంలోనే కాకుండా జర్నలిస్టులకు వివిధ సంక్షేమ పథకాలపై సైతం తమ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యు జేఎఫ్ రాష్ట్ర నాయకులు కృష్ణమాచారి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కృష్ణమూర్తి కర్ణాకర్ జమాల్పూర్ లక్ష్మణ్ దాకూరి మోహన్ ఇతర విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ డైరెక్షన్‌లో కాంగ్రెస్ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

దివ్యాంగులకు పింఛన్లు పెంచకుండా, ఫ్రీ బస్ పాస్ లు ఇవ్వకుండా మోసాగించ చిందని, చిన్న వాగ్దానాలు కూడ అమలు చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. నాడు బీఆర్ఎస్ పాలనలో, నేడు కాంగ్రెస్ పాలనలో అందరు ఇబ్బందులు పడుతున్నారని అర్విండ్ తెలిపారు. టీఎంజీవోలకు ఫేజ్ 2లో ఇచ్చిన భూములు రిజిస్ట్రేషన్ చేయకుండా కేసీఆర్ మోసం చేసారన్నారు. మరో వైపు, టీఎంజీవోలకు కేటాయించిన భూమిలో పది ఎకరాలు లంచ%శీ%గా ఇస్తానే రిజిస్ట్రేషన్ చేస్తామని ఆనాడు కేటీఆర్ డిమాండ్ చేసారని అర్విండ్ వెల్లడించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అసంతృప్తిని కప్పి పుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు తెరపైకి తీసుక వచ్చారని మండి పడ్డారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాటించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి రాజు, మండల విద్యాధికారి, జిల్లా సమీకరణాధికారి నాగేశ్వర రావు. పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలు పరిష్కారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నస్రుల్లాబాద్ మండలం నెమలి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్. ఈ సందర్భంగా దరఖాస్తు చేస్తున్న రైతులతో మాట్లాడి వారి భూ సంబంధించిన సమస్యలను తెలుసుకొని భూభారతి చట్టం ద్వారా రైతుల భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని మండల తాసిల్దార్ ను మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

**- అదనపు కలెక్టర్ వి విక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నార్కొటిక్ ncord జిల్లా కమిటీ జూన్ నెల సమీక్ష, జిల్లాలో Drug De Addiction సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు గురించి నిర్ణయం తీసుకోవడం జరిగినది. 26 – జూన్ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినాన్ని గణంగా చేయాలని నిర్ణయం.ఉపన్యాస పోటీలు, వ్యాస రచన , చిత్ర లేఖన, పోటీలు , పాఠశాల, కళాశాల, డిగ్రీ కళాశాల స్థాయిలో నిర్వహించాలని నిర్ణయం. కామారెడ్డి జిల్లాను మాదక ద్రవ్యాల నిషేధా జిల్లా గా మార్చడమే లక్ష్యం గా ప్రణాళిక.ఇందులో అదనపు కలెక్టర్, ఆదనపు ఎస్పి నరసింహారెడ్డి విద్యాశాఖ అధికారి రాజు డి ఐ ఈ ఓ జిల్లా ఆడిట్ అధికారి జిల్లా ఫారెస్ట్ అధికారి డిఎస్పి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డ్రగ్ జిల్లా సైకియాట్రిస్ట్ డిసిపియు సిద్దిబ్బుని ఇన్స్పెక్టర్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

**సూర్య రెంజల్**

మానసిక స్థితి బాగా లేక వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామానికి చెందిన దండగుల భువనేశ్వరి (40) వివాహిత ఈనెల 17వ తేదీన సాయంత్రం సమయంలో ఇంటి వద్ద గల బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన భర్త మరియు కుటుంబీకులు, స్థానికుల సహాయంతో ఉరి నుండి తొలగించి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు భర్త దండగుల శంకర్ తెలిపారని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రైతులకు అధిక వడ్డీ భారం నుంచి తప్పించి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణం అందే లా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి నాగరాణి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రైతులను అధిక వడ్డీ రుణాలు భారీ నుండి తప్పించి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి టి నాగరాణి ఆదేశించారు. బుధవారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులకు రుణాల మార్పిడి, మంజూరు పై న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బ్యాంకు అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు. ఆర్బిఐ సూచనలు మరియు రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రైతులకు రుణాలు మంజూరులో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని నాగరాణి అన్నారు. అవగాహన లోపంతో రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నారని దీని వల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొనీ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆమె అన్నారు. రైతులు



బ్యాంకుల్లో రుణాలు పొందడానికి వ్యవసాయ అధికారులు సహకరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు నష్టపోయినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి సహకరించాలని సూచించారు. రైతులు ఆత్మహత్యలకు దూరంగా ఉండి బాధ్యతతో బ్యాంకు రుణాలు చెల్లించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం గతేడాది 3000 కోట్ల రూపాయలు పంట రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకోగా 2600 కోట్లు మంజూరు చేశామని అన్నారు. రైతులకు రుణాలు ఇవ్వడంలో ఎదురయ్యే సమస్యలపై తమ దృష్టికి తీసుకురావాలని లీడ్ బ్యాంకు మేనేజర్ తెలిపారు. రైతులకు వంట రుణాలతో పాటు తక్కువ వడ్డీ రేటు కు బంగారం పై రుణాలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ.. రైతులు ఏ విధమైన రుణాలు పొందడానికి అవకాశం ఉందో తెలుసుకోవడానికి ఫైనాన్షియల్ లిటరసీ క్యాంప్స్ ఏర్పాటు చేసేలా బ్యాంకు అధికారులు మరియు వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటామని అన్నారు. అందుకు కావలసిన సహకారాన్ని వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని అన్నారు. రైతులకు వంటల బీమా పై అధికారుల అవగాహన కల్పించాలని, రుణాల మంజూరులో అధికారులు రైతులకు సహకరించాలని రైతు సంఘం అధ్యక్షుడు శ్రీహరి Rao అన్నారు. అనంతరం రుణాల మంజూరు లో ఎదురయ్యే సమస్యలపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, ఏడిఏ అపర్ణ, ఏవోలు, ఏ ఈ ఓ లు. బ్యాంక్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలి

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్**

**సూర్య- బిక్కనూర్**



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పేదలు మరింత పేదలుగా మారారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలని ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల చొప్పున చెల్లిస్తుందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని జంగంపల్లి గ్రామం లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వర త్వరగా నిర్మించుకో వాలని, ఇండ్ల నిర్మాణం పూర్తయితే లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిసిబి డైరెక్టర్ గాండ్ల సిద్ధిరాములు, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార్గు నరేష్, పార్టీ సీనియర్ నాయకులు గాల్ రెడ్డి, పూనూరి దయాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ వార్డు సభ్యులు రామస్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**- ఎంఈఓ రాజగంగారెడ్డి**



**సూర్య- బిక్కనూర్**

బడి ఈడు పిల్లలను ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే విధంగా పాఠశాలల ఉపాధ్యా యులు, అంగన్వాడి టీచర్లు పిల్లల తల్లిదండ్రులను ఒప్పించాలని మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని గుర్జకుంట ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల రిజిస్టర్ పట్టికను పరిశీలించారు. నిర్దేశించిన స్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించలేదని, ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది వైద్య సంపత్, సి ఆర్ పి మహేందర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ విద్యార్థులు ఉన్నారు

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో

# ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ఎన్జీవోస్ కాల నీలో గల ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో సూర్యపేట్ కు చెందిన వాసా జానయ్య వీరమ్మ,భవిరిశెట్టి విశాలాక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసా రాజేంద్ర ప్రసాద్ గారి సహకారంతో పదివేల రూపా యల విలువైన నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్ట ర్ బాలు మాట్లాడుతూ వాసా రాజేంద్రప్రసాద్ వారి అమ్మానాన్నలు, అత్తమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆరు లక్షల రూపాయల విలువైన వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దని దానిలో భాగంగానే ఈ సంవత్సరం 30 వేల నోటు పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలలు, అనాధాశ్రమాలలో పంపిణీ చేస్తున్నారని దానిలో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందని వారికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ విభాగం తరపున అభినందనలు తెలియజేశారు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి పేద వారికి సహకరించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని, ఎమ్మార్పీఎస్ జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 7వ తేదీన నిర్వహించే ఆవిర్భావ దినోత్సవం రోజు మండలంలోని అన్ని గ్రామాలలో దండోరాతో వేడుకలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి, మండల నాయకులు శామర్తి రాజు,నడిపోల్ల రామస్వామి,సాయి వరుణ్, పుల్లూరి రాజేందర్,కర్రోళ్ళ నాగరాజు,రజినీ కాంత్, నరేష్,పొట్టిగిని కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే మోదీ ధ్యేయం

**- బిజెపి జిల్లాఅధ్యక్షుడు రాజులు**

**సూర్య- బాన్సువాడ రూరల్**



పేదల సంక్షేమమే ధ్యేయంగా మోదీ ప్రభుత్వం పని చేస్తుందని, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చినరాజులు పేర్కొన్నారు. బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సంకల్ప సభ ఏర్పాటు చేశారు. పట్టణంలోని రామాలయంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,11 సంవత్సరాల కాలంలో ఆర్థిక సవాళ్లను ఎదుర్కొని భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. భారత్‌మాల హైవే నెట్‌వర్క్, స్మార్ట్ సిటీలు, రైలు, వాయు కనెక్టివి వేగవంతమైన విస్తరణ వంటి ప్రాజెక్టులు భారతదేశ స్థాయిని పెంచుతుందన్నారు. సబ్ కాసాథ్, సబ్ కా విశ్వాస్ మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహిత పాలన అందించే దిశగా దేశాన్ని నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి, చిరంజీవి, ఉమేష్, రామకృష్ణ, అనిల్, గుడుగుట్ల శ్రీనివాస్, చిదుర సాయిలు, శ్రీనివాసరెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన కలెక్టర్

**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి బుధవారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ భూమి చేశారు. నిబంధనలకు ప్రకారం ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అధికారులు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. సంవత్సరంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. అనంతరం పాత బాన్సువాడలోని సహకార సంఘం చౌక ధరల దుకాణంలో సన్న బియ్యని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమీషనర్ శ్రీహరి రాజు, డిఎల్ పిఓ సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిశుభ్రత కార్యక్రమం పై శిక్షణ

**సూర్య రెంజల్**



2025-26 సంవత్సర గాను ప్రారంభమైన పాఠశాలలో పరిశుభ్రతను పాటించాలని మండల విద్యాశాఖ అధికారి కట్ట శ్రీనివాస్ సూచించారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు స్వచ్ఛత కార్మికులకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాఠశాలలో చెత్తాచెదారం, మురికి నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛత కార్మికులతో పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రధానోపాధ్యా యులు ప్రత్యేకంగా చొరవ చూపాలన్నారు. వర్షాకాలంలో విద్యార్థులకు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలను వహించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, కరీం, ధర్మారావు, ఆయా పాఠశాల స్వచ్ఛత కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

# వినూత్న కోర్సులతో విరాజిల్లుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయకుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డి లో డిగ్రీ ప్రవేశాల కొరకు దోస్తు ప్రక్రియ కొనసాగుతుంది. దోస్త్ మూడో దశ ఈనెల 13 నుంచి 19 వరకు ఉండగా రేపటితో అనగా 19వ తారీకు చివరి రోజు. కళాశాలలో బిఎ, బిఎస్సి, బీకాం, బి బి ఏ అన్ని కోర్సులలో ప్రవేశాలు ముమ్మరంగా జరుగుతున్నాయి కావున విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి నీ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ఎప్పటికప్పుడు వినూత్న కోర్సులను ప్రవేశపెడుతూ రాష్ట్రంలోనే విశిష్ట కోర్సులు కలిగిన కళాశాలగా గుర్తించబడినది. దీనిలో భాగంగా విద్యార్థులకు వినూత్న కోర్సులైన B.Sc (హెల్త్ కేర్ మేనేజ్మెంట్) కాలవ్యవధి: మూడు సంవత్సరాలు అర్హత: ఇంటర్ పాస్ ప్రవేశం: దోస్త్ విధానం ద్వారా కోర్సు ప్రత్యేకతలు: ఆసుపత్రి నిర్వహణ, ఆరోగ్య సమాచార వ్యవస్థ, ప్రజారోగ్యం, వైద్య నైతిక విలువలు- నాణ్యత ఉద్యోగ అవకాశాలు : వివిధ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేటర్, హాస్పిటల్ మేనేజర్, హెల్త్ ఇన్సూరెన్స్ ఎనలిస్ట్, పబ్లిక్ హెల్త్ ప్రోగ్రాం మేనేజర్,మెడికల్ ఆఫీస్ మేనేజర్, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ విదేశాల్లో అవకాశాలు : అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాల్లో అవకాశాలు B. Sc ( హానర్స్ కంప్యూటర్ సైన్స్ ): అర్హత: ఇంటర్ ఏదైనా గ్రూప్ కాల వ్యవధి : 4 సంవత్సరాలు ప్రవేశం: దోస్త్ విధానం ద్వారా బీటెక్ ఇంజనీరింగ్ కి తత్సమాన కోర్స్ బిఎస్సి కంప్యూటర్స్ ఆనర్స్ టెక్నాలజీ, సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధి చెందుతున్న తరుణంలో కంప్యూటర్ కావలసిన రిక్వైర్ మ్యాథమెటిక్స్ తో పాటు ప్రాక్టికల్ మరియు తిరిటికల్ మీద ఫోకస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి వర్తమాన విషయాలు కోర్సులో ఉంటాయి



BBA కోర్స్: అర్హత: ఇంటర్ పాస్ కాలవ్యవధి:3 సంవత్సరాలు ప్రవేశం: దోస్త్ విధానం ద్వారా బిజినెస్ కి సంబంధించిన విషయాలతో పాటు మేనేజ్మెంట్ విషయాలు కోర్సులో ఉంటాయి.

ఉద్యోగ అవకాశాలు: మార్కెటింగ్ మేనేజర్, హెచ్ ఆర్ మేనేజర్, ఫైనాన్స్ మేనేజర్, బిజినెస్ కన్సల్టెంట్, బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ మేనేజర్, మార్కెటింగ్ మేనేజర్. BA, B. Sc, B. Com, BBA కోర్సులతో పాటుగా వినూత్న కోర్సులైన B.Sc హెల్త్ కేర్ మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ తత్సమాన కోర్స్ అయినా B. Sc హానర్స్ కంప్యూటర్ సైన్స్, BBA లో రిటైల్ ఆపరేషన్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో అందుబాటులో ఉన్న పలు కోర్సులను ఎంచుకొని ఉన్నత అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య-లింగంపేట్**



లింగంపేట్ మండలం లోని పోల్కంపేట్ గ్రామం లో ఎస్సీ కాలనీలో బుధ వారం సీసి రోడ్లు పనులు ప్రారంభించినట్లు కాంగ్రె స్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అజయ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినే షన్ కమిటీ సభ్యులు మనిగిరి నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో సీసి రోడ్డు లేక ఎక్కడ నీరు అక్కడే ఆగుతుండడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధుల నుండి గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో సిసి రోడ్ పనులు ప్రారంభించామన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ఎస్సీ కాలనీలో శాశ్వత పరిష్కారం కావడంతో ఎమ్మెల్యేకు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్వక్, మండల యూత్ కమిటీ ఉపాధ్యక్షుడు తలారి సాయిబాబా, గ్రామ యూత్ అధ్యక్షుడు చాకలి కుమార్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు తలారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సంజీవరెడ్డి, మాసుల కృష్ణమూర్తి, కీసరి అజయ్, ఎల్లమ్మయ్య, అనిల్, బన్సీలాల్, రమేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

### - కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ



**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. పిసిసి జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తాను రాజకీయాలలోకి వచ్చిన నుండి పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే అంచలంచలుగా ఎదిగాడని, భవిష్యత్తులో బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి మరిన్ని ఉన్నదా పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి, రాజంపేట, మాచారెడ్డి మండలాలకు చెందిన నాయకులు ఉన్నారు.

## అక్షరాభ్యాసం చేయించిన కలెక్టర్

**సూర్య- బాన్సువాడరూరల్**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీస్ స్వాంగ్ ను చిన్నారులకు అక్షరా భ్యాసం చేయించారు. బుధవారం బాన్సువాడ మండలం తిరుమలాపూర్ గ్రామం లోని అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిలు సందర్శించారు. అంగన్వాడి పాఠశాలలో చిన్న పిల్లలు కలెక్టర్,సబ్ కలెక్టర్లుకు పూలతో స్వాగతం పలికారు. అంగన్వాడి సెంటర్ ను సందర్శించి పిల్లలతో పాటలు పాడించి, బొమ్మలను చూపిస్తూ వాటి పేర్లు చెప్పించారు. అంగన్వాడి సెంటర్ లోని వంటశాలను సందర్శించి చిన్నారులకు, గర్భిణీలకు అందించే మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. నూతనంగా అంగన్వాడీ సెంటర్లో జాయిన్ అయిన పిల్లలకు కలెక్టర్, సబ్ కలెక్టర్ లు చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అంగన్వాడీ ప్రాంగణంలో గల గ్రౌండ్ మరియు ఆట వస్తువుల గురించి మాట్లాడి వాటిని నిర్మించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని, మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికా హారం అందించాలని, పూర్వ ప్రాథమిక విద్యలో మంచి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమల, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సీడీపీఓ, సూపవైజర్ మరియు మండల అధికారులు తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీడీవో, గ్రామ సెక్రటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోటే గుర్తింపు

### - మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



ఉత్తమ సేవలతోటే గుర్తింపు లభిస్తుందని, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి చెప్పారు. మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో ఫీల్డ్ అధికారిగా గత నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న నితిన్ కుమార్ బదిలీపై మధ్యప్రదేశ్ కు వెళ్తున్న సందర్భంగా బుధవారం ఆయనను పురం రాజమౌళి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నితిన్ కుమార్ నాలుగు సంవత్సరాల కాలంలో రైతులకు, బ్యాంక్ ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించాడని, ఆయన సేవలు మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రవికుమార్, బ్యాంక్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు

**సూర్య వేల్పూర్**





ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలంటూ ప్రచారం చేయడమే కాదు దానిని అనుసరించి వేల్పూరు మండల ంలోని కుకునూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు భాషోపాధ్యాయుడు పతాని గంగాధర్ తన కుమార్తె 'జాగృతి'ని తాను పనిచేస్తున్న పాఠశాలలో అలాగే తన కుమారుడు' శ్రేయా న్స్' ను ప్రక్కనే ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. స్వచ్ఛందంగా తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించినందుకు ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టి హరిచరణ్ హరి ప్రసాద్ పతాని గంగాధర్ ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడం ద్వారా ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిచరణ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం శ్రీధర్ రావు, మల్కన్న, సురేష్ ,నాగరాజు, రవీంధర్, చరణ్ దాస్ ,అశోక్, నరేందర్ , చంద్రశేఖర్ స్రవంతి పాల్గొన్నారు.

## జిల్లాలో టిడిపికి పూర్వ వైభవం తెస్తాం

### -నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటి జగ్గి జయరాజ్

**సూర్య-లింగంపేట్**



జిల్లాలో టిడిపికి పూర్వ వైభవం తెస్తామని నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి జగ్గి జయరాజ్ అన్నారు. బుధవారం లింగంపేట్ మండలం కేంద్రంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిశీకులకులు దేమే కమ్మరి రాజు ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రావు అధ్యక్షతన నిర్వహించిన టిడిపి మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మండల అధ్యక్షుడు భీమ్రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన ఉంటూ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను మండల అధ్యక్షుడు భీమ్రావు ఆధ్వర్యంలో షాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అవుసుల లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు విశ్వేశ్వర్ పంతులు, సీనియర్ నాయకులు జగ్గా నాయక్, నాన్య నాయక్, కమ్మరి కృష్ణ, తిరుమల కిషన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఎంఎంసి వైస్ చైర్మన్

**సూర్య- నవీపేట్**



నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన టి వినయ్ కృష్ణారెడ్డి ని బుధవారం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. ఆయనతోపాటు బినోల తాజా మాజీ ఉపసర్పంచ్ పుట్టి పోశెట్టి ఉన్నారు.

## నెమలి హెల్త్ వెల్నెస్ సెంటర్ ను తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ బుధవారం నస్రుల్లాబాద్ మండలం నెమలి హెల్త్ వెల్నెస్ సెంటర్లు సందర్శించారు, నెమలి హెల్త్ వెల్నెస్ సెంటర్లో గల ల్యాబ్ ఫార్మసీ మరియు ఓపి రిజిస్టర్ లను అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు, నెమలి హెల్త్ విల్లెజ్ సెంటర్కు వైద్య సేవ నిమిత్తం వచ్చినటువంటి ప్రజలతో నెమలి హెల్త్ వెళ్లే సెంటర్ యొక్క వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు మరియు అందుతున్నటువంటి సేవలతో సంతృప్తి చెందారు. ఇట్టి సంధర్షణలో సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్ మై , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ మరియు డిప్యూటీ డిఎంహెచ్వో బాన్సువాడ తదితరులు ఉన్నారు.